Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ - కామారెడ్డి

గురువారం, 03 అక్టోబర్ 2024
పేజీలు: 05



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

మోర్తాడ్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ అఫ్ మోర్తాడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ మాట్లాడుతూ అక్టోబర్ 2 1869, జనవరి 30 1848 అంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో అగ్రగన్యుడు గాంధీజీ అన్నారు. అందుకే అతన్ని మహాత్ముడని, జాతి పిత అని గౌరవిస్తరన్నారు. ఈ కార్యక్రమం లో చౌక్కాయి గంగారెడ్డి, క్లబ్ సభ్యులతో పాటు నిమ్మ రాజారెడ్డి, వెంకట్ రెడ్డి, నోముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా వారోత్సవాలు ముగింపు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 02



గ్రామాలలోని ప్రజలు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూపర్డెంట్ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని కూనేపల్లి, బాగేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్థాయి మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గ్రామంలోని మహిళాలకు తమ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలు తడి చెత్త- పొడి చెత్తలను కూడా వేరు చేస్తూ ఉంటే, ఇండ్లలో వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, శివ కృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**సూర్య (నేటి దిన పత్రిక)లో**

**రిపోర్టర్స్ కావలెను.**

నసరుల్లాబాద్, రామారెడ్డి, తాడ్వాయి, మహమ్మద్ నగర్, పెద్ద కొడపగల్, బిచ్కుంద, జుక్కల్ మండలం, దోమకొండ, మద్నూర్ లలో రిపోర్టర్స్ కావలెను..

సంప్రదించండి

7207010600, 9849110524

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో ఇష్టా రాజ్యం.

- అందరికి ఒకే రకమైన న్యాయం చేయాలి.
- నాగిరెడ్డిపేటలో రాస్తారోకో, ఆందోళన చేసిన యువకులు.



హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేస్తున్న దృశ్యం.



విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తున్న స్థానికులు.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి ( ఎన్ హెచ్ 765 డీ ) విస్తరణ పనుల్లో భాగంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో ఇష్టా రాజ్యంగా వ్యవహ రిస్తున్నారని ఆరోపిస్తూ, అందరికీ ఒకే రకమైన న్యాయం చేయాలంటూ స్థానిక యువకులు బుధవారం సాయంత్రం తమ నిరసనలు వ్యక్తం చేస్తూ, మండల కేంద్రంలో బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ప్రస్తుతం ఉన్న రోడ్డు కిరువైపులా 15 మీటర్ల దూరంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా, కొందరు పలుకుబడి దారుల భవనాల వద్ద 14 మీటర్లకే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని వారు తెలిపారు. మిగతా చోట్ల 15 మీటర్ల దూరంలోనే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేస్తున్నారని వారు తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాడని వారు ఆరోపించారు. ఈ మేరకు ఆర్డీవోకు, విద్యుత్ శాఖ ఆధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు వారు తెలిపారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో అందరికీ ఒకేలా న్యాయం జరగాలని, ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, ఎండి, ఫరీద్, వంశీ కృష్ణ గౌడ్, కాంతం, శ్రీనివాస్ గౌడ్ , సంజీవ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ సేవలు మరువ లేనివి

### డీసీసీ అధ్యక్షులు మోహన్ రెడ్డి





**నిజామాబాద్, అక్టోబర్ 2, సూర్య మేజర్ న్యూస్**
మహాత్మా గాంధీ చేసిన సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కొనియాడారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి గాంధీచౌక్లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గుర్తించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని, స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మహాత్మగాంధీ చూపిన మార్గం శాంతి, అహింస అనేవి ప్రజలను ఎన్నటికీ తప్పుదోవ పట్టించకుండా చూసే గొప్ప మార్గ నిర్దేశాలని ఆయన కొనియాడారు. ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీని కొందరు తక్కువ చేసే విధంగా కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాత్మా గాంధీని తక్కువ చేసి గాంధీని చంపిన గాడ్సేను గొప్ప వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన వ్యక్తి మాహత్మ గాంధీ అని, గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చిన వ్యక్తిగా పేర్కొన్నారు. గాంధీ మార్గంలోనే కాంగ్రెస్ అధినాయకులు రాజీవ్ గాంధీ కూడా గ్రామాలకు స్వేచ్ఛను ఇచ్చి గ్రామాలు అభివృద్ధి

## మండలంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**బిక్కనూర్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో భాగంగా ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఇన్చార్జి ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి లు స్థానిక గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కంచర్లలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ...



మండలంలోని కంచర్ల గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామ పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జైలు నుండి బయటకు వెళ్లిన ఖైదీలు తమ జీవితాలను మార్చు తెచ్చుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఆర్ వి వి వర ప్రసాద్





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02** : తెలంగాణ ఖైదీల సంక్షేమ దినం సందర్భంగా సబ్ జైల్లో బుధవారం కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఆర్ వి వి వరప్రసాద్ సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఖైదీలను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ., అండర్ ట్రయల్ లో ఉన్న ఖైదీ లు బెయిల్ పై బయట వచ్చిన తర్వాత సమాజంలో గౌరవంగా బతకాలని, తమ జీవితంలో కొత్త మార్పు వచ్చి సత్ప్రవర్తనగా నడుచుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి డి.ఎస్.పి డి నాగేశ్వరరావు కామారెడ్డి సిఐ ఎస్.రామన్, జైలు సూపరిండెంట్ సిహెచ్ సంజీవ్ రెడ్డి మరియు చీఫ్ లీగల్ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మాయ సురేష్, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ న్యాయవాది ఎం ఏ సలీం మరియు సహచట ప్రతినిధులు సిర్నా పల్లి ప్రదీప్ కుమార్, తాహెర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పలువురు మాట్లాడారు. అలాగే మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహచట్టం ప్రతినిధులు జైలు సిబ్బంది న్యాయవాదులుఇతరులు పాల్గొన్నారు.

## అహింసతోనే స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ

### జిల్లా ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02**

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ., గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని, గాంధీ మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయనకి కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పి మదన్లాల్, ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎస్సైలుడిపిఓ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ సేవలు మరువ లేనివి

( మొదటి పేజీ తరువాయి )

చెందే విధంగా ప్రోత్సహించారని తెలిపారు. వారి ఆలోచనలను ఆశయాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు చేశారని, దేశం ఆర్థికంగా బలపడుతూ ముందుకు వెళ్లడానికి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని వారిద్దరి సేవలు ఎన్నటికీ మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మాజీ పీసీసీ కార్యదర్శి రాంభూపాల్, జిల్లా సేవల అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ , మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, కోనేరు విజయలక్ష్మి, కోర్వ రాజేందర్, కైసర్, నరేంద్ర సింగ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా గాంధీ జయంతి

**బాన్సువాడ, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్**



బాన్సువాడలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో గాంధీమాత్ముని కి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడ వేడుకలు జరుపుకొని అనంతరం బాన్సువాడ పట్టణంలోని గాంధీ చౌక్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ., దేశానికి స్వతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ పాత్ర ఎనలేనిదని, మహాత్మా గాంధీ ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చారన్నారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొత్తకొండ భాస్కర్, అంజద్ ఖాన్ పఠాన్, నార్ల రాఘవేందర్ గుప్తా, కార్పొరేటర్ బాడీ శ్రీనివాస్, యూనుస్, లాయఖ్, ఇర్ఫాన్ ఖురేష్, షేక్ అక్బర్, పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సయ్యద్ అహ్మద్, షేక్ మహబూబ్, సయ్యద్ మంజూర్, గంగారాం, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రఫిక్, బండి పెద్ద సాయిలు, బొప్పని శ్రీను తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి.

### పాల్గొన్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02**



మహత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతిల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజి లో ఉన్న గాంధీజి విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి జిల్లాబిజెపి అధ్యక్షురాలు అరుణా తార, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత కే దక్కుతుందని, ఈ దేశానికి లాల్బదూర్ శాస్త్రి చేసిన సేవలను ఎన్నడు మరువలేమని, వారిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. వారి మార్గంలో పలువురికి సూచించారు. బ్రిటిష్ వాళ్లతో పోరాడిన ఘనత వీరికే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆయనతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తేలు శ్రీనివాస్, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం, 03 అక్టోబర్ 2024

## లింగంపేటలో
## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**లింగంపేట్, అక్టోబర్ 02 సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలోని మహత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ పూలమాలవేసి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నాల రాజు, లింగంపేట్ సొసైటీ వైస్ చైర్మన్ రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ నాయక్, మండల యూత్ అధ్యక్షులు సుప్పల రాజు, టౌన్ ప్రెసిడెంట్ ప్రసాద్ గౌడ్, డిసిప్లెన్ కమిటీ మండల అధ్యక్షుడు వంజరి ఎల్లమయ్య, కాంగ్రెస్ నాయకులు దూరిషెట్టి అశోక్, భాస్కర్ గౌడ్, కౌద రవి, ఏదుల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ననగేష్, అట్టెం శీను, మతుర గోవింద్, ఏఎంసీ డైరెక్టర్ పూల్ సింగ్, గోపాల్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02**



మాచారెడ్డి మండల కేంద్రంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాచారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అస్లాం గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., భారతదేశానికి మహాత్మ గాంధీ స్వాతంత్రం తేవడంలో గాంధీజీ సేవలు మరువ లేనివి అని కొనియాడారు. భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్కూరులో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

**బీర్కూర్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యములో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల గాలయ్య, మేకల విట్టల్, కొట్టురి సంతోష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02**

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతిని పురస్కరించుకొని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య మహాత్మా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., భారతదేశానికి స్వాతంత్రం సంపాదించ డంలో గాంధీజీ సేవలు మరువలేనివని కొనియాడారు. అహింసా మార్గంలో స్వాతంత్రం తెచ్చిన ఘనత ఆయనకె దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ విశ్వ ప్రసాద్, డాక్టర్ పి రాజగంబీర్ రావు, డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



## వైశ్య యువ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్** : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్, ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ ల ఆదేశాల మేరకు వైశ్య యువ నాయకులు, అడ్వకేట్ చక్రధర్ గుప్తా, వ్యాపారవేత్త నంగునూరు శ్రీనివాస్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ చేన్న సతీష్ గుప్తాలు ఎల్లారెడ్డిలోని గాంధీ చౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నరు. స్వతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధి చక్రధర్ గుప్తా నంగునురి శ్రీనివాస్ గుప్తాలూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అడిషనల్ కోశాధికారి నంగనూరి శ్రీనివాస్ గుప్తా, సిద్ధి చక్రధర్ గుప్తా, చేన్న సతీష్ గుప్తా, ఆదిమూలం సతీష్ గుప్తా, ముప్పిడి హరి నారాయణ గుప్తా, రాచకొండరాము గుప్త, కాపర్తి శ్రీధర్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా పిఆర్ఓ కొండ శైలేందర్ గుప్తా, చేన్న శ్రీకర్ గుప్తా, కోల శివరాజ్ గుప్తా, రాచకొండ హరిబాబు గుప్తా, జేక్సాని రాజేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**బిక్కనూర్, అక్టోబర్ 02, సూర్య మెజర్ న్యూస్** : మండల కేంద్రంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాధర భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దుంపల మోహన్ రెడ్డి, కోటాను స్వామి, నీల ఆంజనేయులు, కట్టకింది బాపురెడ్డి, సిద్దా గౌడ్, సిద్ధి రాములు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం
### జయంతి వేడుకల్లో కలెక్టర్, మేయర్

**నిజామాబాద్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్**





గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని బుధవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. జాతిపిత చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని ఇరువురు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం విద్యార్థుల విరాళం

ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం జానకంపేట్ లోని ఇమేజ్ స్కూల్ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. మహాత్ముని జయంతి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి, వరద బాధితుల సహాయార్థం రూ. 16,116 విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పాఠశాల నిర్వాకులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి.

### ఏసిపి వెంకటేశ్వర రెడ్డి.





ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా క్లాక్ టవర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి మాట్లాడుతూ., దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని వారు గాంధీ చూపిన శాంతి మార్గంలో నడవాలని సూచించారు. దేశ భవిష్యత్తు బాగుపడినప్పుడే అన్ని బాగుంటాయని అన్నారు. కుల మతాలను పక్కనపెట్టి దేశ భవిష్యత్తు కోసం యువత ముందుకు సాగాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ., గాంధీ కొందరి వాడు కాదని అందరి వాడని కొనియాడారు. గాంధీ అవలంబించిన విధానాన్ని దేశం ప్రపంచం అవలంబిస్తే అంతర్గత యుద్ధాలు జరిగేవి కావని అన్నారు. ప్రపంచమంతా శాంతి మయమై ఉండేదని పేర్కొన్నారు. జర్నలిస్టు కాలనీ సభ్యులు ప్రతి ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుంకే శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కమలాకర్, కొక్కెర భూమన్న, సత్యనారాయణ గౌడ్, గడ్డం శంకర్, ఎల్ టి కుమార్, కొంతం రాజు ఎర్ర భూమయ్య మంచిర్యాల కిషన్, జీవన్, గోపి, సాయన్న, గణేష్ ,రాజ్ కుమార్, ఖదీర్, లతీఫ్, ముత్తన్న, కొండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డ్రగ్స్ కేసులో ముగ్గురు అరెస్ట్, రిమాండ్ తరలింపు

- ♦ పరారీలో ప్రధాన నిందితుడు మల్డొడ్డి శ్రీనివాస్ గౌడ్
- ♦ సిఐ, ఎస్ఐలను అభినందించిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు



ఎల్లారెడ్డి, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్

నార్కోటిక్ డ్రగ్స్ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి శ్రీనివాసులు రాత్రి 8:30 నిముషాలకు పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం., ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో లభించిన నార్కోటిక్స్ డ్రగ్స్ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో గంజాయి, ఆల్ఫాజోలం, సీహెచ్ తదితర మత్తు పదార్థాలు ఉన్నట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు పోలీసులు అతని ఇంటిపై దాడులు నిర్వహించారు. సోదాలు నిర్వహించగా ఈశ్వర్ గౌడ్ ఇంట్లో 5 గ్రాముల ఆల్ఫాజోలం లభించింది. ఇదే క్రమంలో ఈశ్వర్ గౌడ్ కు వరుసకు మేనమామ అయ్యే నాగిరెడ్డిపేట మండలంలోని జప్తిజాన్కమ్ పల్లికి చెందిన నారా గౌడ్ అనే వ్యక్తి వద్ద కూడా 5 గ్రాముల అల్ఫాజోలం లభించింది. ఇతను ఈశ్వర్ గౌడ్ కు తరచూ ఆల్ఫాజోలం సరఫరా చేస్తూ ఉంటాడనీ అన్నారు. ఈ క్రమంలో ఈశ్వర్ గౌడ్ ఇంట్లో పోలీసులు సోదాలు చేస్తుండగా ఐదు గ్రాములు ఆల్ఫాజోలం తో పాటు ఓ గూటిలో ఉన్న కవర్లో గంజాయి, సిహెచ్ కూడా లభించాయి. ఈ విషయమై ఈశ్వర్ గౌడ్ ను పోలీసులు విచారించగా కేవలం తన వద్ద దొరికిన 5 గ్రాముల ఆల్ఫాజోలం మాత్రమే తనదని మిగతా గంజాయి, సీహెచ్ ల కు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఈశ్వర్ గౌడ్ పై పోలీసులు అనుమానం వ్యక్తం చేయడంతో అదే గ్రామానికి చెందిన మల్డొడ్డి శ్రీనివాస్ గౌడ్ కు తనకు మధ్య గత డిసెంబర్ నెలలో చిన్నపాటి గొడవలు జరిగాయని అతను మనసులో కక్ష పెట్టుకొని తనను కేసులో ఇరికించాలన్న దురద్దుశ్యంతో తన ఇంట్లో గంజాయి, సిహెచ్ లను ఉంచినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. గత నెల 27వ తేదీన గ్రామ పంచాయతీలో పనిచేసే లక్ష్మణ్ అనే వ్యక్తి తమ ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించడం జరిగిందన్నారు. ఈ విషయం ఈశ్వర్ గౌడ్ పోలీసులకు తెలపడంతో లక్ష్మన్ను అదుపులోకి తీసుకొని విచారించారు. తనకు శ్రీనివాస్ గౌడ్ 15 వేల రూపాయలు ఇచ్చి ఈశ్వర్ గౌడ్ ఇంట్లో మత్తు పదార్థాలను పెట్టాలని చెప్పినట్లు లక్ష్మణ్ వెల్లడించారు. అలాగే తనకు గ్రామ పంచాయతీలో ఉద్యోగం పర్మినెంట్ అయ్యే విధంగా చూస్తానని శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చినట్లు లక్ష్మణ్ వెల్లడించారు. అనంతరం పోలీసులు ఈశ్వర్ గౌడ్, నారాగౌడ్, లక్ష్మణ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితుల నుండి 290 గ్రాముల ఆల్ఫాజోలం, 140 గ్రాముల సి హెచ్, 55 గ్రాముల గంజాయితో పాటు పదివేల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు శ్రీనివాస్ గౌడ్ కోసం ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఎస్ఐ బొజ్జ మహేష్ లను అభినందించడంతో పాటు వారికి నగదు బహుమతి కూడా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

### దసరా ఉత్సవాలను

## ఆనందోత్సవాల మధ్య నిర్వహించాలి

బిక్కనూర్, అక్టోబర్ 02, సూర్య మెజార్ న్యూస్



నేటి నుండి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను, తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, సంఘ సేవకుడు, సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలీం చెప్పారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను గ్రామాలలో కుల మతాలక తీతంగా జరుపుకుంటారని, ఎప్పటిలాగే ఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ పంచాయతీలలో గాంధీ జయంతి వేడుకలు

లింగంపేట్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్





లింగంపేట్ మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణ ముందు బుధవారం ఎంపీడీవో నరేష్ గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోల్కంపేట్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలోని గాంధీ చిత్రపటానికి ఎంపీఓ మలహరి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్వక్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02



జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ (ఎంపిడిఓ) సంకేత్ కుమార్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ., గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్రం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, ఏపిఓ ఓంకార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాచారెడ్డి మండల కమిటీ ఎన్నిక



మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02 : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము మాచారెడ్డి నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు బాలరాజు జిల్లా ఉపాధ్యక్షులు తమ్ముడి స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాచారెడ్డి మండల అధ్యక్షులుగా మారుపాక లక్ష్మీరాజం ఉపాధ్యక్షులుగా పొదర్ల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మామిడి లింగం, కార్యదర్శులుగా కట్యూరి నాగరాజు, చిన్న చంద్రం, పొదల ప్రవీణ్, సలహాదారులుగా ప్రశాంత్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు హరిలాల్ నాయక్, పాల్వంచ మండల కమిటీ బాధ్యులు బట్ట రాజు, అంబల్ల రాజశేఖర్, బట్ట నరేష్, అంబల రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్ఓసి అందజేత

**రాజంపేట, అక్టోబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కప్పల రమేష్ ఆరోగ్యం బాలేనందున ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి 200000 రూపాయల ఎల్ ఓసి ని మండల నాయకుల ద్వారా బాధితునికి స్వయంగా ఇంటికి పంపడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వెంటనే స్పందించినందుకు, గొప్ప మనసు చాటుకున్నందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, శ్రీధర్, బన్సీలాల్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మదనలాల్, బిసి సెల్ అధ్యక్షులు స్వామి,సదశివ నగర్ ఏయం సి డైరెక్టర్ సాయగౌడ్, మండల యూత్ ఉపాధ్యక్షులు బాలరాజ్, గ్రామ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బలెందర్, కప్పల రాజు, పోచయ్య, యూత్ అధ్యక్షులు, డాకాగౌడ్, విజయ్, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఈఐ ఆర్ ద్వారా ఫిర్యాదుదారుడికి ఫోన్ అప్పగింత

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02**

మాచారెడ్డి మండలంలోని కాకుల గుట్ట తండాకు చెందిన సయ్యద్ అబ్దుల్లా అనే వ్యక్తి తన ఫోను పోయిందని మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీస్ స్టేషన్ నందు సీఈఐ ఆర్ ద్వారా ఫోనును ట్రేస్ చేసి మాచారెడ్డి ఎస్ఐ అనిల్ బుధవారం ఫోనును ఫిర్యాదుదారునికి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.



# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

**ఎడపల్లి, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ., సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి, భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్రన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ దాస్, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆకారం సాయిలు, చిక్కెల లక్ష్మణ్ తాళ్ల విజయకుమార్ గౌడ్, కిషన్ గౌడ్, మిద్దె చిన్నయ్య, గ్రామస్టులు,తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02**



పంచాయతీ కార్యాలయం వద్ద దృశ్యం



సాటపూర్ గాంధీ విగ్రహం వద్ద

రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం తాహసిల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలను తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేష్, కూనేపల్లిలో సూపర్డెంట్ శ్రీనివాస్, మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, సాటపూర్ లో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి, భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు అండగా ఉంటా....

♦ **టిటిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.**

♦ **మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన జై గౌడ ఉద్యమం నాయకులు**

**కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, అక్టోబర్ 02** : గౌడ కులస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మహేష్ కుమార్ గౌడ్ ను జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కిట్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తులకు రక్షణ కల్పించిందన్నారు. అర్హులైన గీతా కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పించాలని వారు టిటిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కోరగా వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఏలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యల సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం రాష్ట్ర నాయకురాలు అనురాధ గౌడ్, జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు గాంధీజీ

**మోర్తాడ్, అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్** : స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యమని, సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ లు అన్నారు. మండల కేంద్రంలోని గాంధీవాడలో గల మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ., మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి దాయకమని వ్యాఖ్యనించారు. సత్యం, అహింస ఆయుధాలుగ భారత దేశ స్వేచ్ఛ స్వతంత్రం సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం లో డి సి సి బి డైరెక్టర్ మోత్కూ భూమన్న, ఎక్స్ ఎమ్ పి పి గిర్మాజీ లద్దు గంగాధర్, జిల్లా మైనార్టీ నాయకులు నసీర్, ఎక్స్ ఉప సర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, ఎక్స్ ఎమ్ పి టి సి ఎలాల రాజ్ పాల్, కిసాన్ కేత్ అధ్యక్షులు భూతపురం మహిపాల్, సీనియర్ నాయకులు అంజాద్, కోమిరే శ్రీధర్, జక్కం అశోక్, ఆర్గుల రమేష్, నరేష్, భూపతి, జమాల్, మామిడి శ్రీను, గంగాధర్, విక్రమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బీబీపేట్ లో గ్రామ సభ

**బీబీపేట్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 02** : బుధవారం నాడు మండల కేంద్రం తో పాటు పాలు గ్రామాలలోని గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలలో అక్టోబర్ 2 గాంధీ జయంతి పురస్కరించుకొని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామసభలు నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీ లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామ కార్యదర్శులు గ్రామాలలో పలు తీర్మానాలను చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామాలలో 1.ఆదాయవ్యాలు 2023-2024 సంవత్సరం నుండి అక్టోబర్ 9 2024 వరకు గ్రామపంచాయతీలలో ఖర్చులు మిగులు గ్రామసభల్లో చదివి వినిపించారు, 2025-2026 సంవత్సరానికి గాను 2.ఉపాధి హామీ పనుల గుర్తింపు ప్రణాళిక తయారీ కోసం, గ్రామాల అభివృద్ధి కొరకు 2025 2026 యాక్షన్ ప్లాన్, 3.బతుకమ్మ దసరా పండగ సందర్భంగా పారిశుధ్యం, వీధిలైట్ల ఏర్పాటు కోసం తీర్మానించారు. 4.రోడ్లపై ఉన్నటువంటి గుంతలు మొరం ద్వారా పూడ్చడం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని, 5. త్రాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని, తీర్మానించడం జరిగిందని గ్రామ కార్యదర్శి తెలియజేశారు. అంతేకాకుండా సిబ్బందికి ఇన్సూరెన్స్ ధ్రువపత్రం, యూనిఫామ్, గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగిందన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామాలలోని ప్రత్యేక అధికారులు దోమకొండ ఏవో పవన్ కుమార్, మండల ఎంపీడీవో బంతి పూర్ణచంద్రోదయ కుమార్, సహకార సంఘం అధ్యక్షులు ఏదుల్ల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఉపసర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ ఆయా గ్రామాలకు సెక్రటరీలు, అంగన్వాడి కార్యకర్తలు డ్వాక్రా సంఘం సీఏలుగ్రామ గ్రామ ప్రముఖులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# నూతనంగా నిర్మించిన డంపింగ్ యార్డ్ ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్.

ఎడపల్లి అక్టోబర్ 02, సూర్య మేజర్ న్యూస్ : ఎడపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డంపింగ్ యార్డ్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, డి ఆర్ డి ఓ పిడి సాయ గౌడ్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్రంలోని మొదటిసారి ఎడపల్లి మండల కేంద్రంలో మాడ్రన్ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటుచేసి, ఈ డంపింగ్ యార్డ్ లో ప్లాస్టిక్ వ్యర్థాల కట్టాలను తయారుచేసి కారా?నాలకు విక్రయిస్తారని, తద్వారా ఆర్థిక లాభాలు చేకూరుతాయని, దీనికి గాను డంపింగ్ యార్డ్ నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. దీనికి గాను హైదరాబాదులో శిక్షణ తరగతులు ఉంటాయని వారు అన్నారు.